# కేంద్ర-రాష్ట్ర సంబంధాలు

1. కొత్తగా ఏర్పాటైన కేంద్ర-రాష్ట్ర సంబంధాల కమిషన్ అధ్యక్షుడు? (గ్రూప్-1, 2007)
   ఎ) ఎం.కె. నారాయణ్ బి) ఎం.ఎం. పూంచి
   సి) నారాయణ్ కురూప్ డి) ఎ.కె. దల్వీ
2. రాష్ట్ర స్వయంప్రతిపత్తిని మొదటిసారి డిమాండ్ చేసిన ప్రాంతీయ పార్టీ? (గ్రూప్-1, 2007)
   ఎ) ఏఐఏడీఎంకే బి) డీఎంకే సి) తెలుగుదేశం డి) అకాలిదళ్
3. ఇండియాను 'సదృశ్య సమాఖ్య' (Quasi Federation)గా అభివర్ణించిన రాజ్యాంగ నిపుణుడు? (గ్రూప్-1, 2007)
   ఎ) కె.సి. వేర్ బి) గ్రాన్‌విల్ ఆస్టిన్ సి) ఎ.వి. డైసీ డి) బీఆర్ అంబేద్కర్
4. రాజ్యాంగ పరంగా రాష్ట్రాల పన్నుల వాటా లు నిర్ణయించే అధికారం ఎవరికుంది? (గ్రూప్-1, 2002)
   ఎ) ఆర్థిక మంత్రిత్వశాఖ బి) ఆర్థిక సంఘం సి) ప్రణాళిక సంఘం
   డి) జాతీయాభివృద్ధి మండలి
5. రాజ్యాంగంలోని అధికరణం-1లో ప్రభుత్వాన్ని ఏ విధంగా నిర్వచించారు?
   ఎ) ఏకకేంద్ర ప్రభుత్వం బి) కేంద్రీకృత సమాఖ్య ప్రభుత్వం
   సి) సమాఖ్య ప్రభుత్వం డి) రాష్ట్రాల సమ్మేళనం
6. కింది వాటిలో అధికారపంపిణీ జరగనిది?
   ఎ) శాసనపరమైన బి) న్యాయపరమైన సి) కార్యనిర్వహణ పరమైన
   డి) ఆర్థిక పరమైన
7. వేటి మధ్య సంబంధాల సమీక్షకు సర్కారియా కమిషన్ నియమించారు? (గ్రూప్-1, 1999)
   ఎ) ప్రధానమంత్రి-రాష్ట్రపతి బి) శాసన-కార్యనిర్వహక శాఖలు
   సి) కార్యనిర్వహక-న్యాయశాఖలు డి) కేంద్ర-రాష్ట్రాలు
8. ఆర్థిక సంఘం సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించడం అసాధ్యం. ఎందుకంటే?
   ఎ) రాబడి పన్ను పంపకంలో పార్లమెంట్ జోక్యం ఉండదు
   బి) రాష్ట్రపతి ఆజ్ఞ ద్వారా పంపిణీ
   సి) ఆర్థిక సంఘం కేంద్ర-రాష్ట్రాల మధ్య తటస్థంగా వ్యవహరిస్తుంది
   డి) పైవన్నీ
9. ప్రాంతీయ మండళ్ల సమావేశాలకు అధ్యక్షత వహించేది?
   ఎ) ప్రధానమంత్రి బి) లోక్‌సభ స్పీకర్ సి) రాజ్యసభ చైర్మన్

SAKSHI

డి) అంతరంగిక వ్యవహారాల మంత్రి

10. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్ర జాబితా నుంచి ఉమ్మడి జాబితాలోకి మార్చిన అంశం?
ఎ) అడవులు బి) న్యాయపాలన సి) విద్య డి) పైవన్నీ

11. రాజ్యాంగంలోని ఏ జాబితాలో విద్య ఉంది? (గ్రూప్-2, 2008)
ఎ) కేంద్ర బి) ఉమ్మడి సి) రాష్ట్ర డి) స్థానిక

12. ఆర్థిక, సామాజిక ప్రణాళికను రాజ్యాంగం లోని ఏ జాబితాలో చేర్చారు? (గ్రూప్-2, 2008)
ఎ) ఉమ్మడి బి) కేంద్ర సి) రాష్ట్ర డి) స్థానిక

13. ఏ చట్టం సిఫార్సు మేరకు ప్రాంతీయ మండళ్లు ఏర్పాటు చేశారు? (గ్రూప్-2, 2008)
ఎ) రాష్ట్రాల పునర్విభజన బి) అంతరాష్ట్ర నీటి తగాదాలు
సి) పాలన ట్రిబ్యునళ్లు డి) భారత స్వతంత్ర

14. రాజ్యాంగం ప్రకారం ఆర్థిక సంఘం కూర్పులో అధ్యక్షుడితో పాటు ఎంతమంది సభ్యులు ఉంటారు? (జేఎల్, 2001)
ఎ) నలుగురు బి) ఐదుగురు సి) ఏడుగురు డి) సభ్యుల సంఖ్యపై పరిమితి లేదు

15. సమాఖ్య ప్రభుత్వ లక్షణం?
ఎ) అధికార విభజన బి) ద్వంద్వ ప్రభుత్వాలు
సి) లిఖిత రాజ్యాంగం డి) స్వయంప్రతిపత్తి ఉన్న న్యాయశాఖ

16. భారత సమాఖ్యను 'బేరమాడే సమాఖ్య'గా వర్ణించింది?
ఎ) ఐవర్ జెన్నింగ్స్ బి) మారిస్ జోన్స్ సి) అంబేద్కర్ డి) కె.సి. వేర్

17. భారత కేంద్రీకృత సమాఖ్య లక్షణం?
ఎ) అఖిల భారత సర్వీసులు బి) ఎన్నికల యంత్రాంగం
సి) ఆడిటింగ్ వ్యవస్థ డి) పైవన్నీ

18. భారత రాజ్యాంగంలోని అధికరణం-249 కింది ఏ అంశానికి బలాన్ని చేకూరుస్తుంది?
ఎ) సర్వసత్తాక బి) సామ్యవాద సి) ప్రజాస్వామ్య డి) గణతంత్ర

19. జాతీయ అత్యవసర సమయంలో రాష్ట్ర జాబితాలోని అంశాలపై పార్లమెంట్‌కు శాసనాధికారం కల్పించే అధికరణం ?
ఎ) 249 బి) 250 సి) 252 డి) 253

20. అంతరాష్ట్ర మండలిని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1952 బి) 1956 సి) 1977 డి) 1990

21. ఆరో ఆర్థిక సంఘం చైర్మన్?
ఎ) కె. సంతానం బి) రాజమన్నార్ సి) కె.సి. పంత్ డి) బ్రహ్మానంద రెడ్డి

22. గవర్నర్ నియామకానికి సంబంధించిన అధికరణం-155ని సవరించమని సిఫార్సు చేసిన కమిటీ?

ఎ) కె. సంతానం బి) పరిపాలన సంస్కరణల సంఘం

సి) సర్కారియా డి) రాజమన్నార్

**23. అఖిల భారత సర్వీసులను రద్దు చేయమని సిఫార్సు చేసిన కమిటీ?**

ఎ) సర్కారియా బి) రాజమన్నార్ సి) రాజ్యాంగ సమీక్ష సంఘం

డి) 17వ 'లా' కమిషన్

**24. కేంద్ర-రాష్ట్ర సంబంధాలను ఏ షెడ్యూల్‌లో చర్చించారు?**

ఎ) 4వ బి) 5వ సి) 6వ డి) 7వ

**25. కింది వాటిలో కేంద్ర జాబితాలో లేనిది?**

ఎ) పౌరసత్వం బి) ఎన్నికలు సి) జనాభా నియంత్రణ

డి) జనాభా లెక్కలు

**26. ఏ రాజ్యాంగం నుంచి అవశిష్టాధికారాలను గ్రహించారు?**

ఎ) బ్రిటన్ బి) అమెరికా సి) కెనడా డి) ఆస్ట్రేలియా

**27. కింది వాటిలో సరికానిది?**

ఎ) జల కాలుష్య నియంత్రణ చట్టం-1974

బి) యూఎన్‌ఓ ఒప్పంద చట్టం-1978 సి) జెనీవా ఒప్పంద చట్టం-1960

డి) వన్యమృగాల పరిరక్షణ చట్టం-1972

**28. సమాఖ్య విధానాన్ని బలహీనపరిచే అధికరణం?**

ఎ) 249 బి) 365 సి) 254 డి) పైవన్నీ

**29. కింది వాటిలో సరైంది?**

1) ఆర్టికల్-262 ప్రకారం అంతరాష్ట్ర నదీ జలాల వివాదాల పరిష్కారానికి పార్లమెంట్ చట్టం ద్వారా ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేస్తుంది.

2) ఆర్టికల్-263 ప్రకారం రాష్ట్రపతి అంతరాష్ట్ర మండలిని ఏర్పాటు చేస్తాడు.

ఎ) 1 బి) 2 సి) 1,2 డి) ఏదీకాదు

**30. కేంద్రం విధించి కేంద్రమే వసూలు చేసి వచ్చిన ఆదాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకునే పన్ను?**

ఎ) కార్పొరేట్ బి) ఆదాయం సి) అమ్మకం డి) పైవేవీ కావు

**31. కేంద్ర ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయాన్ని సమకూరుస్తున్న పన్ను?**

ఎ) కస్టమ్స్ డ్యూటీ బి) ఆదాయం సి) కార్పొరేట్ డి) ఆక్ట్రయ్

**32. ఆర్థిక సంఘానికి సంబంధించి సరైంది?**

1) కేంద్ర-రాష్ట్రాల మధ్య నిధులు పంపిణీ చేస్తుంది.

2) ప్రభుత్వ పొదుపును పెంచుకోవడానికి సలహాలిస్తుంది.

ఎ) 1　　బి) 2　　సి) 1,2　　డి) ఏదీ కాదు

33. సెంట్రల్ జోన్ కేంద్ర కార్యాలయం ఎక్కడుంది?

ఎ) భోపాల్　　బి) గ్వాలియర్　　సి) అలహాబాద్　　డి) లక్నో

34. జాతీయాభివృద్ధి మండలిలో సభ్యులు?

ఎ) అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు　　బి) కేబినెట్ మంత్రులు

సి) ప్రణాళిక సంఘం సభ్యులు　　డి) పై అందరూ

35. రాజ్యాంగ ప్రతిపత్తి లేని సంస్థ?

ఎ) ప్రణాళికా సంఘం　　బి) జాతీయాభివృద్ధి మండలి

సి) జాతీయ సమైక్యతా మండలి　　డి) పైవన్నీ

36. భారత ప్రభుత్వం గురించి కింది వ్యాఖ్యల్లో సరికానిది?

ఎ) ఐవర్ జెన్నింగ్స్: 'కేంద్రీకృత సమాఖ్య'

బి) మారిస్ జోన్స్: 'బేరమాడే సమాఖ్య'.

సి) డి.డి. బసు: 'సహకార సమాఖ్య'

డి) కె.సి. వేర్: 'అర్ధ　సమాఖ్య'.

37. కేంద్ర-రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారానికి సూచనల కోసం నియమించిన మొదటి కమిటీ?

ఎ) సంతానం　బి) రాజమన్నార్　సి) పరిపాలన సంస్కరణల సంఘం

డి) సర్కారియా

38. అధికరణం-1లో పేర్కొన్న రాష్ట్రాల యూనియన్ అనే పదాన్ని తొలగించి ఫెడరల్ (సమాఖ్య) పదాన్ని చేర్చమని సూచించిన కమిటీ?

ఎ) ఎం.ఎం. పూంఛీ　బి) రాజమన్నార్　　సి) సర్కారియా

డి) పశ్చిమబెంగాల్ మెమోరండమ్

39. గవర్నర్లుగా సాధ్యమైనంత ఎక్కువమందిని పదవీ విరమణ చేసిన సైనిక ఉద్యోగులను నియమించమని సిఫార్సు చేసిన కమిటీ?

ఎ) పాలన సంస్కరణల సంఘం

బి) సర్కారియా　　సి) రాజమన్నార్　　డి) ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానం

40. రాజ్యసభ సభలో అన్ని రాష్ట్రాలకు సమా నంగా సీట్లు కేటాయించి సమాఖ్య వ్యవస్థను కాపాడాలని సిఫార్సు చేసిన కమిటీ?

ఎ) రాజమన్నార్　　బి) ఎం.ఎం. పూంఛీ

సి) సర్కారియా　　డి) పైవేవీ కావు

41. ఏ కమిషన్ సిఫార్సు మేరకు ఓబీసీలకు వృత్తివిద్యా సంస్థల్లో రిజర్వేషన్ కల్పించారు?

ఎ) బి.సి.　　బి) బి.పి. మండల్

సి) రెండో పరిపాలన సంస్కరణల సంఘం డి) పైవేవీ కావు

**42. ప్రణాళికా సంఘాన్ని దేని ద్వారా ఏర్పాటు చేశారు?**

ఎ) రాజ్యాంగం బి) రాష్ట్రపతి ఉత్తర్వు
సి) పార్లమెంట్ చట్టం డి) కేబినెట్ తీర్మానం

**43. గవర్నర్ పదవీ విరమణ తర్వాత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులు తప్ప ఇతర పదవులు చేపట్టరాదని సూచించిన కమిటీ?**

ఎ) సంతానం బి) బల్వంత్‌రాయ్ సి) ఎం.ఎం. పూంచీ డి) సర్కారియా

**44. వీటిలో సర్కారియా కమిటీ సిఫార్సు ?**

ఎ) త్రి భాష సూత్రం అమలు చేయాలి బి) అఖిల భారత సర్వీసులను బలపర్చాలి
సి) గవర్నర్ నియామకంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని సంప్రదించాలి డి) పైవన్నీ

**45. రాష్ట్రాలకు అందించే గ్రాంట్లను ఎవరు నిర్ణయిస్తారు?**

ఎ) రాష్ట్రపతి బి) పార్లమెంట్ సి) ఆర్థిక మంత్రిత్వ శాఖ డి) ఆర్థిక సంఘం

**46. వీటిలో భారత రాజ్యాంగంలోని సమాఖ్య విరుద్ధ లక్షణాలు?**

ఎ) ఏకీకృత న్యాయ వ్యవస్థ బి) అఖిల భారత సర్వీసులు
సి) ఆడిటింగ్ వ్యవస్థ డి) పైవన్నీ

**47. కేంద్ర-రాష్ట్ర సంబంధాల్లో వేటిని మున్సిపల్ సంబంధాలుగా పేర్కొంటారు?**

ఎ) పరిపాలన బి) ఆర్థిక సి) శాసన డి) పైవన్నీ

**48. సమాఖ్య వ్యవస్థకు తప్పనిసరి ఏది?**

ఎ) లిఖిత రాజ్యాంగం బి) ద్విసభా విధానం
సి) స్వయంప్రతిపత్తి ఉన్న న్యాయవ్యవస్థ డి) పైవన్నీ

**49. కేంద్రం నుంచి రాష్ట్రాలకు లభించే ప్రణాళిక సహాయం ఏ ఫార్ములా ఆధారంగా బదిలీ అవుతుంది.**

ఎ) సంతానం బి) గాడ్గిల్ సి) లక్డవాలా డి) సెతల్‌వాడ్

**50. సమాఖ్య విధానాన్ని ఎక్కడి నుంచి గ్రహించారు?**

ఎ) ఆస్ట్రేలియా బి) అమెరికా సి) కెనడా డి) స్విట్జర్లాండ్

**51. ఉమ్మడి జాబితాను ఎక్కడి నుంచి గ్రహించారు?**

ఎ) కెనడా బి) బ్రెజిల్ సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

**52. రాబడికి తాత్కాలిక పన్ను?**

ఎ) రాబడి పన్ను బి) అమ్మకం పన్ను
సి) సర్‌చార్జీ డి) ఏదీ కాదు

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) బి | 2) బి | 3) ఎ | 4) బి | 5) డి |
| 6) బి | 7) డి | 8) సి | 9) డి | 10) డి |
| 11) బి | 12) ఎ | 13) ఎ | 14) ఎ | 15) ఎ |
| 16) బి | 17) డి | 18) ఎ | 19) బి | 20) డి |
| 21) డి | 22) సి | 23) బి | 24) డి | 25) సి |
| 26) సి | 27) బి | 28) డి | 29) సి | 30) బి |
| 31) సి | 32) సి | 33) సి | 34) డి | 35) డి |
| 36) సి | 37) డి | 38) డి | 39) బి | 40) ఎ |
| 41) సి | 42) డి | 43) డి | 44) డి | 45) బి |
| 46) డి | 47) ఎ | 48) డి | 49) బి | 50) సి |
| 51) సి | 52) సి | | | |